వలంటీర్లే సంక్షేమ వారధులు

- డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు
- వలంటీర్లకు ఘన సత్కారం

ఆకివీడు: వలంటీర్లు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా ఉంటున్నారని, కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ఉత్తమ సేవలు అందించి వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి జాతీయ స్థాయిలో ఖ్యాతి తీసుకొచ్చారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. పట్టణంలోని ఐదు సచివాలయాల్లోని వార్డు వలంటీర్లు, అయిభీమవరం, అజ్జమూరు, చెరుకుమిల్లి, దుంపగడప, కుప్పనపూడి గ్రామ వలంటీర్లకు వందనం కార్యక్రమం స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మందిరంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహారాజు మాట్లాడుతూ జగనన్న సైన్యం మీరేనని అన్నారు. సీఎం జగన్ తలుచుకుంటే మీరే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ కూడా అయ్యే అవకాశం ఉందన్నారు. అట్టడుగు, సామాన్య, మధ్యతరగతి ప్రజల్ని పైకి తీసుకురావలన్నదే ఆయన లక్ష్యమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు తగిన ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రిగా జగన్ ఉంటేనే మీ భవిష్యత్, మా భవిష్యత్ ఉంటుందని ప్రతి వలంటీర్ గుర్తించాలన్నారు. టీడీపీ పాలనలో జన్మ భూమి కమిటీలు ప్రజల్ని దోచేశాయని, అవినీతి, అక్రమాలతో ఆ కమిటీలు పనిచేశాయన్నారు. అటువంటి దుస్థితి ప్రజలకు రాకూడదనే జగన్ వలంటీర్ వ్యవస్థను రూపొందించి, ఒక్క రూపాయి అవినీతి లేకుండా ప్రజలకు సంక్షేమ పథకాల్ని అందజేస్తున్నారని చెప్పారు. సమావేశానికి అధ్యక్షత వహించిన నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి మాట్లాడుతూ మహిళల్ని మహారాణులుగా మార్చిన ఘనత జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. మహిళా పక్షపాతిగా జగన్ పాలన కొనసాగుతోందన్నారు. సమావేశంలో ఏఎంసీ చైర్మన్ రసూల్ బీబీ, మండల వ్యవసాయ సలహా కమిటీ అధ్యక్షుడు నంద్యాల సీతారామయ్య, మండల వైసీపీ అధ్యక్షుడు అన్యెం కృష్ణ, నగర పంచాయతీ విప్ పడాల శ్రీనివాసరెడ్డి, వైస్‌చైర్మన్ వంగా జ్యోత్స్న, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు అంబటి రమేష్, మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షురాలు గాలి సామ్రాజ్యం, కౌన్సిలర్ నిమ్మల నాగు, గుండా సుందరరామనాయుడు మాట్లాడారు. కార్యక్రమంలో మెప్మా అధ్యక్షురాలు మోరా జ్యోతి, నగర పంచాయతీ వైస్‌చైర్మన్ పుప్పాల పండు, కౌన్సిలర్లు మోటుపల్లి కుమారి, దొడ్డి జగదీష్, తిరుమారెడ్డి మాధవి, గుండుగొలను సావిత్రి, ఎండీ.జక్కీ, ఎండీ.ఆలీ, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు సైదాల సూర్యనారాయణ, శిరపు శ్రీనివాస్, మన్నే పోతరాజు, కుంకట్ల దానయ్య, ఎం. రత్నకుమార్, తిప్పా దుర్గాభవానీ, సర్పంచ్ నందమూరి ప్రకాశం, నాయకులు మెంటే లక్ష్మణరావు కొట్టు మాణిక్యాలరావు, కుర్రెళ్ల పాలు, ఊడిగ శ్రీను, ఎస్కే. ఆరీఫ్, హుస్సేన్, పడాల కిషోర్ రెడ్డి, ముత్యాల రామ్మూర్తి, ఎరిచర్ల గ్లాడ్‌సన్ తదితరులు పాల్గొన్నారు.



ఆకివీడు: విశిష్ట సేవలందించిన వలంటీర్లకు అవార్డులు అందజేస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు



ఉండి: వలంటీర్లను సత్కరిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు, ఎంపీపీ, జెడ్పీటీసీ తదితరులు

సంక్షేమ సారథులు వలంటీర్లు

ఉండి: సంక్షేమ సారథులు వలంటీర్లని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. బుధవారం ఉండి మండల పరిషత్ మీటింగ్‌హాల్‌లో ఉండి, యండగండి, కోలమూరు, పాందువ్వ, ఉప్పులూరు, ఉణుదుర్రు గ్రామ సచివాలయాల పరిధిలో వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సేవారత్న అవార్డు అందుకున్న అనుష(పాములపర్రు),పొట్ల నిహారిక(ఉణుదుర్రు),బలే ఏడుకొండలు (యండగండి)ను సత్కరించి బహుమతులు అందజేశారు. అలాగే 195 మంది వలంటీర్లకు సేవామిత్ర అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గొప్ప గొప్ప ఆశయాలతో దేశానికే ఆదర్శంగా ప్రారంభించిన సంక్షేమ పాలన ఇంత గొప్పగా సక్సెస్ కావడానికి వలంటీర్ల వ్యవస్థ ప్రధాన కారణమని అన్నారు. అవినీతికి చోటు లేకుండా అర్హులైన వారికి నేరుగా సంక్షేమ పథకాలు వలంటీర్ల ద్వారానే అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ రణస్తుల కనకదుర్గమహంకాళి, సర్పంచ్ కమతం సౌజన్యంబెనర్జీ, ఉపసర్పంచ్ గొట్టుముక్కల కళ్యాణ్‌వర్మ, స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్‌లు గులిపల్లి అచ్చారావు, కొత్రపాటి అనిత, పార్టీ జిల్లా, మండల నాయకులు యేడిద వెంకటేశ్వరరావు, రణస్తుల మహంకాళి, గలావిల్లి ధనుంజయ, కరిమెరక శివనాగరాజు, రాయి సతీష్, కతమం బెనర్జీ, గెద్దా భోగేశ్వరరావు, బడుగు బాలాజీ, బొచ్చా అచ్చారావు, జీ సుందర్ కుమార్, అంగర రాంబాబు, చింతలపాటి రఘు, మున్నలూరి శ్రీను,వత్రే పైడియ్య, నక్కా చెన్నకేశవరావు, బీ రామకృష్ణ, నాగేశ్వరరావు, దానం విద్యాసాగర్, సర్పంచ్‌లు గోగులమండ చినకృష్ణమూర్తి, కేశన శాంతకుమారి, కట్రెడ్డి బ్రహ్మానందం, ఈవోపీఆర్డీ కే కొండలరావు, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన



సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

ఆకివీడు: పట్టణంలోని ప్రధాన సెంటర్ వద్ద దీర్ఘకాలిక సమస్యగా ఉన్న రహదారి సమస్యకు డీసీసీబీ చైర్మన్ పీవీఎల్.నర్సింహారాజు చెక్ పెట్టారు. రూ. 2.50 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు పరిశీలను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సింహారాజు మాట్లాడుతూ వందేళ్ల ఆకివీడు పంచాయతీ చరిత్రలో ఈ ప్రాంతంలో రోడ్డు నిర్మాణం చేపట్టలేదన్నారు. ఆర్అండ్‌బీ శాఖలో ఈ రోడ్డు ఉన్నప్పటికీ సిద్ధాపురం, అయిభీమవరం వైపు మాత్రమే రోడ్డు నిర్మాణం జరిగిందన్నారు. రోడ్డు అభివృద్ధికి నిధుల మంజూరుతో పాటు ఇటీవలే భూమి పూజ చేశామన్నారు. జాతీయరహదారి వైఎస్సార్ సెంటర్ నుంచి రైల్వే స్టేషన్ రోడ్డు వరకూ 10 మీటర్లు, అక్కడ నుంచి సిద్ధాపురం గేటు వరకూ 7 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణం జరుగుతుందన్నారు. నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. నియోజకవర్గంలోని చిలుకూరు, మహాదేవ పట్నంలో రూ. 3 కోట్ల వ్యయంతోనూ, ఉండి బస్ స్టాండ్ నుంచి వాండ్రం వెళ్లే రోడ్డు కిలోన్నర మీటర్ల మేర, జక్కరం నుంచి బొండాడ లంక వరకూ రూ. 2.80 కోట్లు, యండగండి నుంచి సాగుపాడు వరకూ రూ. 2 కోట్లు, కాళ్ల మండలంలోని పాతాళ్ల మెరక వద్ద రూ.40 లక్షల వ్యయంతోనూ సీసీ రోడ్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయన్నారు. అజ్జమూరు, కుప్పనపూడి గ్రామాల్లో 5.50 మీటర్ల వెడల్పులో 200 మీటర్ల చొప్పున సీసీ రోడ్డు నిర్మాణం జరుగనుందని చెప్పారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ నంద్యాల సీతారామయ్య, పట్టణ కమిటీ అధ్యక్షుడు అంబటి రమేష్, పడాల కిషోర్‌రెడ్డి, సందా కేశవరావు, సర్పంచ్ చిట్టిబాబు, యర్రా కేశవ, హుస్సేన్, నిమ్మల నాగు, జక్కీ, ఆర్ అండ్ బీ జేఈ శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న అన్నదాన భవనానికి విరాళం



దేవస్థానం ఈఓకి విరాళం అందిస్తున్న వెంకట రామరాజు

కాళ్ల: మండలం కాళ్లకూరు గ్రామంలో వేంచేసి ఉన్న స్వయంభూ శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం అన్నదాన భవనానికి రూ.1,01,116 విరాళం అందజేస్తున్నట్లు ఈవో మెకా అరుణ్‌కుమార్ బుధవారం తెలిపారు. కాళ్లకూరు గ్రామానికి చెందిన దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్టు అధినేత వెంకట రామరాజు అన్నదాన భవన నిర్మాణానికి ఈ విరాళం అందజేసినట్లు ఈవో తెలిపారు. ఈ సందర్భంగా దాతకు ప్రత్యేక దర్శనం కల్పించి, స్వామివారి ప్రతిమతో ఘనంగా సత్కరించారు.

ముస్లింలకు అండగా జగన్ ప్రభుత్వం

ఆకివీడు: ముస్లింలకు అండగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పనిచేయడం హర్షదాయకమని పలువురు ముస్లిం యువకులు డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజును సత్కరించారు. స్థానికంగా పలువురు ముస్లింలు నర్సింహారాజును కలిసి ఇటీవల కాలంలో ముస్లిం యువకులకు పార్టీలో తగిన ప్రాతినిధ్యం కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు, పట్టణ వైసీపీ ఉపాధ్యక్షుడు ఎస్కే. ఆరీఫ్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుంచి నియోజకవర్గంలోని ప్రధాన నామినేటెడ్ పదవి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని రెండు పర్యాయాలు ముస్లింలకు కేటాయించారన్నారు. ముస్లిం షాది తోఫా పథకం ద్వారా పలువురు ముస్లిం మైనార్టీలకు లక్షలాది రూపాయల లబ్ధి చేకూరుతుంన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఎస్కే.రసూల్ బీబీ, హుస్సేన్, ఎండీ. ఆలీ, మోతీ, బీ.ఆరీఫ్, రాజా, గాలిబ్, ఫైయిద్ మోయిన్, షాకీర్ గాలిబ్, ముషీర్ అహ్మద్, బీ.నయామ్, సుభానీ, రషీద్, హమేది, ఖాదరీ తదితరులు పాల్గొన్నారు.



డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజును సత్కరిస్తున్న ముస్లిం యువకులు

తెలుగు భాష గొప్పతనాన్ని చాటాలి

ఆకివీడు: మాతృభాషలో మమకారం ఉందని, పరభాషతో లబ్ధి పొందవచ్చునని శత కర్త, కవి, తెలుగు ఉపాధ్యాయులు పెంకి విజయ్‌కుమార్ చెప్పారు. మాతృ భాషాదినోత్సవం సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు వకృత్వం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. బహుమతి ప్రధానోత్సవ సభ బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ భాషతో పునాది వేసి, పరభాషలో పటుత్వం సంపాదించి ఉన్నత ఉద్యోగాలు పొందవచ్చునన్నారు. హెచ్ఎం ఎస్టీహెచ్. ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు తెలుగును నేర్చుకుని, ఆంగ్లభాషలో పట్టు సాధించాలన్నారు. ఆయా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులు బి.వాసంతి, కె.కీర్తన, సీహెచ్.వైశాలి, పీ.హరిప్రియ, కె.రాజ్యలక్ష్మిలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



దుంపగడపలోని జెడ్పీ స్కూల్‌లో మాతృభాషా దినోత్సవం సందర్భంగా జరిగిన పోటీల్లో బహుమతులు అందుకున్న విజేతలు

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ



క్రీడా దుస్తులు పంపిణీ చేసిన పూర్వ విద్యార్థులు

పాలకోడేరు: హైస్కూల్ విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేసిన పూర్వ విద్యార్థులను శృంగవృక్షం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తోట కాశీ జగన్నాథం అభినందించారు. 1984–85 బ్యాచ్ పూర్వ విద్యార్థులు గులిపల్లి సత్యనారాయణ ఆధ్వర్యాన 40 మంది క్రీడాకారులకు రూ.20 వేల విలువైన క్రీడా దుస్తులను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గులిపల్లి మాట్లాడుతూ త్వరలో సైకిల్ స్టాండ్ షెడ్ నిర్మించేందుకు పూర్వ విద్యార్థులతో కలిసి చర్చిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల బృందం మీగడ నాగేశ్వరరావు, పూడివలస సత్యనారాయణ, పాలా దుర్గారావు, ఆశీర్వాదం, వుండ్రు ప్రభాకర్, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు చిట్టిబాబు, ఖుద్దూస్‌లు విద్యార్థుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

20న సుబ్రహ్మణ్యస్వామి విగ్రహ ప్రతిష్ఠ

ఆకివీడు: పురాతనమైన వల్లీ దేవ సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ పునఃనిర్మాణంలో భాగంగా నూతన విగ్రహాలు బుధవారం ఆకివీడు చేరుకున్నాయి. మార్చి 20వ తేదీన ఆలయ విగ్రహ ప్రతిష్ఠ జరగనుంది. ఈ సందర్భంగా తిరుపతిలో తయారు చేయించిన నూతన విగ్రహాల్ని స్థానిక పెద్దింటి అమ్మవారి ఆలయంలో ధాన్యాది వాసంలో ఉంచారు. ఆలయ విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా ఈ నెల 26వ తేదీన రాటా మూహూర్తం చేయనున్నారు. మార్చి 14వ తేదీన కొత్త విగ్రహాలతో గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు మెప్మా అధ్యక్షురాలు మోరా జ్యోతి, ఆలయ నిర్మాణ కమిటీ ప్రతినిధులు జంపన సుబ్రహ్మణ్యంరాజు(జేఎస్సార్), నేరెళ్ల రామకృష్ణ, మోటుపల్లి కృష్ణ, మోటుపల్లి గంగాధరరావు, నేరెళ్ల రామ చెంచయ్య, గొంట్లా శ్రీను, కిమిడి నాగరాజు, మోరా శ్రీనివాసరెడ్డి, తదితరులు తెలిపారు.



పెద్దింటి అమ్మవారి ఆలయంలో సుబ్రహ్మణ్యస్వామి ఆలయ నూతన విగ్రహాలు

వైఎస్సార్ సీపీ యలమంచిలి యూత్ కమిటీ ఎంపిక

యలమంచిలి: కొంతేరు గ్రామంలో వైఎస్సార్ సీపీ మండల యూత్ కమిటీ అధ్యక్షుడు లంక చిరంజీవి అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో మండల యూత్ కమిటీని ఎంపిక చేశారు. ఉపాధ్యక్షులుగా వలవల ధర్మారావు, లంకే శ్రీను, ప్రధాన కార్యదర్శులుగా వలవల నరసింహమూర్తి, దొమ్మేటి శ్రీను, బోళ్ల మురళి, బద్దె నాని కార్యదర్శులుగా సిర్రా కిరణ్‌బాబు, గంధం శ్రీనివాస్, దీపాటి మధు, బొక్కా సూరిబాబు, రాపాక నారాయణ, గుబ్బల మణికంఠ, నాత్ర మహేష్, కాపా నాగన్న, సంయుక్త కార్యదర్శులుగా ఇల్లింగి నాగశ్రీను, సంగటి సుబ్రహ్మణ్యం, ఖండవల్లి ప్రసాద్, పోతుమూడి కిషోర్, లంకే దుర్గారావు, దీపాటి శ్రీనివాస్, మోపిదేవి సర్వేశ్వరరావు, పాటి శ్రీను ఎంపికయ్యారు. సమావేశం అనంతరం కమిటీ సభ్యులంతా పాలకొల్లు వెళ్లి పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. నూతన కమిటీకి వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాత్తూరి బుచ్చిరాజు, సచివాలయ మండల కన్వీనర్ ఓదూరి భాస్కరరావు, ఎంపీపీ రావూరి వెంకటరమణ, సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు వల్లభు సాయి వెంకట నరసింహారావు, రాష్ట్ర యువజన నాయకుడు ఉచ్చుల స్టాలిన్ శుభాకాంక్షలు తెలిపారు.



కమిటీ సభ్యులను అభినందిస్తున్న పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల గోపి

విజయమే ధ్యేయంగా పనిచేస్తాం



డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజుకు కృతజ్ఞతలు తెలుపుతున్న ఆకివీడు పట్టణ కమిటీ సభ్యులు

ఆకివీడు: విజయమే ధ్యేయంగా వచ్చే ఎన్నికల్లో శక్తి వంచన లేకుండా పార్టీ విజయానికి కృషి చేస్తామని ఆకివీడు పట్టణ కమిటీ పేర్కొంది. నూతనంగా ఏర్పడిన ఆకివీడు పట్టణ వైఎస్సార్‌సీపీ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకగా డీసీసీబీ చైర్మన్ పీవీఎల్.నర్సింహారాజును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు అంబటి రమేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేసి, పీవీఎల్.నర్సింహారాజును అసెంబ్లీకి పంపి, ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి బహుమతిగా అందజేస్తామని చెప్పారు. పార్టీ నాయకులతో సమన్వయంగా పనిచేసి ప్రజా మద్దతు పొందేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సభ్యులు ఊడిగ శ్రీనివాస్, సందా కేశవరావు, కుంకట్ల దానయ్య, ఉప్పాడ చిన రామారావు, పెరికేటి గంగరాజు, మాసిపోగుల బెంజిమన్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

కష్టపడి పనిచేసే వారికి పార్టీలో గుర్తింపు



ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న నాగరాజు

భీమవరం: కష్టపడి పనిచేసే వారికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తెలిపారు. పార్టీ భీమవరం పట్టణ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కందికట్ల నాగరాజు ఎమ్మెల్యే శ్రీనివాస్‌ను బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపునకు కృషి చేయాలని ఆయనకు ఎమ్మెల్యే సూచించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని చెప్పారు. కార్యక్రమంలో చెల్లబోయిన సూర్యప్రకాశ్, గంటా సుందర్‌కుమార్, పెదపాటి ప్రసాద్, వాసర్ల ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు మహదేవపట్నంలో వలంటీర్లకు వందనం

ఉండి: మండలంలోని మహాదేవపట్నంలో వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని గురువారం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు తెలిపారు. డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు ఆధ్వర్యంలో మహాదేవపట్నం, చిలుకూరు, ఎన్నార్పీ అగ్రహారం, వాండ్రం, పెదపుల్లేరు, కలిసిపూడి, అర్తమూరు, చెరుకువాడ గ్రామాలకు చెందిన వలంటీర్లకు అవార్డులు ప్రధానం చేసి బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ నాయకులు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు.

సంతానలక్ష్మి అవతారంలో సత్తెమ్మ అమ్మవారు



భక్తులకు దర్శనమిస్తున్న సత్తెమ్మ అమ్మవారు

ఉండి: పెదపుల్లేరులో వేంచేసియున్న సత్తెమ్మ అమ్మవారి 59వ వార్షిక మహోత్సవాల సందర్భంగా అమ్మవారి జాతరను ఘనంగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ఐదవరోజు బుధవారం సత్తెమ్మ అమ్మవారు సంతానలక్ష్మీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దీంతో భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకుని కుంకుమ పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు నిర్వహకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతర నిర్వహకులు, గ్రామ పెద్దలు, వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

మాతృభాషను విస్మరించొద్దు



మాట్లాడుతున్న గోపాలశర్మ

భీమవరం: పరభాష వ్యామోహంలో మాతృభాష తెలుగును విస్మరిస్తున్నారని, తెలుగు భాషలో ఉండే కమ్మదనం, మాధుర్యం ఏ భాషలోనూ ఉండదని రిటైర్డ్ తెలుగు ఉపాధ్యాయుడు కలిగొట్ల గోపాలశర్మ అన్నారు. పట్టణంలోని ఝాన్సీ లక్ష్మీబాయి మున్సిపల్ హైస్కూల్లో బుధవారం ప్రపంచ మాతృభాషా దినోత్సవం సందర్భంగా విజ్ఞాన వేదిక సేవా సంస్థ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. స్కూల్ హెచ్ఎం పీబీ శ్రీనివాస్, అల్లు శ్రీనివాస్, బి.వాసు, సుజాత, సత్యవాణి పాల్గొన్నారు. భీమవరం ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో పద్యకవి, విద్యావేత్త మల్లవోలు నాగరాజు మాట్లాడుతూ భాషలు ఆయా జాతుల సాంస్కృతిక వైజ్ఞానిక వారసత్వాన్ని తర్వాత తరాలకు అందించే సాధనాలన్నారు. డాక్టర్ మధుబాబు, కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఎస్‌డీవీ సత్యనారాయణ, అధ్యాపకులు కాకుమాని శ్రీనివాసరావు, పి.అమూల్యారావు, ఎల్.నర్సింహరావు, డీవీవీసీహెచ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

25న ఉచిత వైద్య శిబిరం

పాలకొల్లు సెంట్రల్: ఫెడరేషన్ ఆఫ్ క్షత్రియ సేవా సంఘం హైదరాబాద్, స్థానిక క్షత్రియ సంక్షేమ పరిషత్, అల్లూరి సీతారామరాజు సేవా సమితి సంయుక్త ఆధ్వర్యాన ఈనెల 25న ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు పట్టణ క్షత్రియ సంక్షేమ పరిషత్ అధ్యక్షుడు భూపతిరాజు విశ్వనాథరాజు తెలిపారు. క్షత్రియ కళ్యాణ మండపం వద్ద ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్య శిబిరం కొనసాగుతుందన్నారు. ఎముకలు, నరాలు, గుండె, కిడ్నీ, ప్రసూతి, క్యాన్సర్, కంటి చికిత్సలకు సంబంధించిన వైద్యులు అందుబాటులో ఉంటారన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

భీమవరం: పట్టణంలోని 11 కేవీ హౌసింగ్ బోర్డ్ కాలనీ ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగింపు నిమిత్తం భీమవరం టౌన్‌లో గురువారం ఉదయం 7 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఈఈ) పీర్ అహ్మద్ ఖాన్ తెలిపారు. హౌసింగ్ బోర్డ్ కాలనీ చినరంగనిపాలెం, పీపీ రోడ్ ప్రాంతాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

రంగసాయి, పద్మావతిలకు జాతీయ ప్రతిభా పురస్కారాలు

భీమవరం (ప్రకాశం చౌక్): అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ సౌజన్యంతో ఫిలాంత్రోఫిక్ సొసైటీ ఆధ్వర్యాన రాజమండ్రిలో నిర్వహించి గోదావరి కళా దర్బార్‌లో భీమవరానికి చెందిన విశిష్ట సేవాతత్పరులు కొయ్యాన పద్మావతి, చెరుకువాడ రంగసాయికి జాతీయ ప్రతిభ పురస్కారాన్ని అందించారు. మాతృ భాష, సామాజిక సేవలకు గానూ కొయ్యాన పద్మావతికి గోదావరి కీర్తి పురస్కారం, చెరుకువాడ రంగసాయికి జాతీయ ప్రతిభ పురస్కారాన్ని బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లబోయిన వేణు గోపాలకృష్ణ, ఫిలాంత్రోఫిక్ సొసైటీ అధ్యక్షుడు అద్దంకి రాజా చేతులమీదుగా అందించారు.

ఆర్ఓబీ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలి

ఉండి: ఉండిలో నిర్మాణం మధ్యలో నిలిచిపోయిన ఆర్ఓబీ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సీపీయం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జేఎన్వీ గోపాలన్ డిమాండ్ చేసారు. బుధవారం ఉండి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో గోపాలన్ మాట్లాడుతూ మధ్యలో నిలిచిపోయిన ఆర్ఓబీ వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం దీనిపై తక్షణమే చర్యలు తీసుకుని నిర్మాణం పూర్తి చేయాలన్నారు.అలాగే సాగు, తాగునీటికి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ధనికొండ శ్రీనివాస్, గోర్ల రామకృష్ణ, వీరవల్లి మాధవరావు, మాదాసిగోపా, రామకూరి వెంకటరత్నం, కింతాడ రమేష్, చిప్పాడ బుచ్చేశ్వరరావు, కిలారి తవిటినాయుడు తదితరులు పాల్గొన్నారు.

బీసీ జాతీయ యువజన సంఘ ఉపాధ్యక్షునిగా కిషోర్ యాదవ్



నియామక పత్రం అందుకుంటున్న కిషోర్ యాదవ్

కాళ్ల: మండలంలోని ఎల్ఎన్ పురం గ్రామానికి చెందిన తానింకి కిషోర్ యాదవ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం ఉపాధ్యక్షునిగా నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం కిషోర్ యాదవ్ విలేకరులతో మాట్లాడారు. దీనికి సంబంధించి రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నట్లు ఆయన చెప్పారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులైనట్లు తెలిపారు. ఆయన అడుగు జాడల్లో నడుస్తానని చెప్పారు. వెనుకబడిన బీసీ జాతి అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. తన నియామకానికి సహకరించిన బీసీ నాయకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. యువజన సంఘం ఉపాధ్యక్షునిగా నియామకమైన కిషోర్ యాదవ్‌కు పలువురు బీసీ నాయకులు అభినందనలు తెలిపారు.

పవన్ పరామర్శ

ఆకివీడు: జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ పరామర్శ కోసం తన ఇంటికి వచ్చారని వైఎస్సార్‌సీపీ ఉండి నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి గోకరాజు రామరాజు అన్నారు. బుధవారం భీమవరం పర్యటన ముగించుకుని తన ఇంటి సమీపంలోని హెలీప్యాడ్‌కు వెళుతూ తన నివాసం వద్ద ఆగారన్నారు. ఇటీవల అనారోగ్యంతో ఆపరేషన్ చేయించుకున్న తన భార్యను పవన్ కల్యాణ్ పరామర్శించారన్నారు.

కోడి పందేల స్థావరంపై దాడి

పాలకోడేరు: మండలంలోని గరగపర్రు శివారు గ్రామంలో కోడి పందేల స్థావరంపై దాడి చేసి 11మందిని అదుపులోకి తీసుకున్నామని ఎస్ఐ నాలం శ్రీనివాసరావు తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.2700ల నగదు, కోడికత్తిని స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తామన్నారు.